# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER – II

సమయం: 2 గం. 45 ని. **పార్టు - A & B** గరిష్ఠ మార్కులు: 40

సూచనలు: 1) ప్రశ్నపత్రంలో పార్టు – A, B అనే రెండు విభాగాలుంటాయి.

2) పరీక్ష ప్రారంభంలోనే పార్టు – A తోపాటు పార్టు– B కూడా ఇస్తారు.

3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, జవాబులు రాయడానికి 2 గం. 30 నిమిషాలు కేటాయించారు.

4) పార్టు – B సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.

సమయం: 2 గంటలు **పార్టు - A** మార్కులు: 30

**I. అవగాహన - ప్రతిస్పందన** (12 మార్కులు)

1. కింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. 4 × 1 = 4

అ) తండ్రి అంత్యక్రియలను భరతుడు నిర్వర్తించాడు.

ఆ) శ్రీరాముడి పాదుకల మీదనే రాజ్యపాలనా భారాన్ని ఉంచుతానన్నాడు భరతుడు.

ఇ) దశరథుడి దేహాన్ని తైలద్రోణిలో భద్రపరిచారు.

ఈ) భరతుడు అయోధ్యావాసులతో శృంగిబేరపురం చేరాడు.

కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

ఆకసమ్మువోలె అవధులు లేనిది
హిమనగమ్ము కన్న ఎత్తు కలది
జలధి కంటే లోతు కలది విజ్ఞానము
దివిని భువిని కలుపు దివ్యశక్తి

ప్రశ్నలు:

2. అవధులు లేనిది ఏది?

3. జలధి కంటే లోతైంది ఏది?

4. దివిని, భువిని కలిపే దివ్యశక్తి ఏది?

5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $4 \times \frac{1}{2} = 2$

మూడో శతాబ్దంలో కాంచీపురంను రాజధానిగా చేసుకొని శివస్కంద వర్మ అనే పల్లవరాజు ఆంధ్ర దేశాన్ని పరిపాలించేవాడు. తాను యువరాజుగా ఉన్నప్పుడు రాయించిన మైదవోలు శాసనంలో శాతవాహనుల రాజధానిగా ఉన్న ధాన్యకటకం ఆంధ్రపథంలోనిది అని తెలిపాడు. ఈ శాసనంలో 'విరిపర' అనే గ్రామాన్ని ఇద్దరు మహాత్ములకు దానమిచ్చారని రాశారు. అదే కాలానుగుణంగా 'విప్పర్ల'గా మారింది.

ప్రశ్నలు:

**6.** విప్పర్ల పూర్వనామం ఏమిటి?

**7.** ఆంధ్రుల రాజధాని ఏది?

**8.** మైదవోలు శాసనం వేయించింది ఎవరు?

**9.** పై పేరా ఆధారంగా ప్రశ్నను తయారు చేయండి.

**కింది సంభాషణను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

**వినయ్:** మిత్రమా! ప్రవీణ్ బాగున్నావా?

**ప్రవీణ్:** నేను బాగున్నాను, దసరా సెలవుల్లో కనిపించలేదేం?

**వినయ్:** మా పాఠశాల తరపున మేమంతా విజ్ఞాన యాత్రకు వెళ్లాం.

**ప్రవీణ్:** విజ్ఞాన యాత్రకా? ఎక్కడికి?

**వినయ్:** విశాఖపట్నం, అరకులోయ వెళ్లాం.

**ప్రవీణ్:** ఓహో! అలాగా! ఏమేం చూశారు?

**వినయ్:** విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్, జలంతర్గామి, సముద్ర జంతువుల ప్రదర్శనశాల చూశాం.

**ప్రవీణ్:** ఇంకా?

**వినయ్:** ఆంధ్రా ఊటీగా ప్రసిద్ధికెక్కిన అరకులోయను చూశాం. బొర్రా గుహలు, వలిసె పూలతోటలు, జింగిల్ బెల్స్ జలపాతం చూశాం. మేం విశాఖపట్నం నుంచి బొర్రా గుహల వరకు జరిపిన రైలు ప్రయాణం అమితానందాన్ని ఇచ్చింది. నువ్వు కూడా తప్పనిసరిగా చూడు.

**ప్రవీణ్:** అలాగే. ఉంటాను.

ప్రశ్నలు:

**10.** సంభాషణలో పాల్గొన్న మిత్రుల పేర్లు ఏమిటి?

**11.** విశాఖపట్నంలో ఏం చూడవచ్చు?

**12.** వినయ్‌కు అమితానందాన్ని ఇచ్చిన విషయం ఏమిటి?

**13.** పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (18 మార్కులు)

**కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి.** $2 \times 2 = 4$

**14.** 'అమ్మా! నువ్వు చెప్పినట్లే చేస్తా. భరతుడంటే నాకు ప్రాణం'. అన్న శ్రీరాముడి మాటలను బట్టి మీరేం గ్రహించారు?

**15.** 'రాముడితో కయ్యం కొరివితో తలగోక్కున్నట్లే' అని పలికిన మారీచుడి పాత్ర స్వభావాన్ని రాయండి.

**కింది వ్యాసరూప ప్రశ్నకు జవాబు రాయండి.** $1 \times 4 = 4$

**16.** సీతాపహరణం గురించి రాయండి.

**(లేదా)**

సీతారామ కళ్యాణాన్ని వర్ణించండి.

**కింది వ్యాసరూప ప్రశ్నల్లో ఒక్కోదానికి జవాబులు రాయండి.** $2 \times 5 = 10$

**17.** 'భూగర్భ జలాల పెంపు — ఆవశ్యకత' గురించి ప్రజలను ఉద్దేశించి కరపత్రాన్ని తయారు చేయండి.

**(లేదా)**

మీ పాఠశాలలో గురుపూజోత్సవం ఎలా జరిగిందో వివరిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

**18.** 'పల్లెలు ప్రశాంత జీవనానికి పుట్టినిళ్లు' సమర్థిస్తూ వ్యాసం రాయండి.

**(లేదా)**

మీ పాఠశాల వసంతోత్సవానికి విచ్చేసిన స్త్రీవాద రచయితలను ప్రశ్నించడానికి ప్రశ్నల జాబితాను తయారు చేయండి.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్టు - B** మార్కులు: 10

**III. భాషాంశాలు** (పదజాలం, వ్యాకరణం) **(10 మార్కులు)**

**సూచన:** పార్టు – Bకి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రంలోనే రాసి పార్టు – A సమాధాన పత్రానికి జత చేయండి.

కింద ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించండి. $20 \times \frac{1}{2} = 10$

**19.** పరధనాపహరణం కంటే దిరియుట మంచిది (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) పరుల ధనం దొంగిలించుట శ్రేయస్కరం

బి) పరధనాపహరణ కంటే తిరియుట మంచిది

సి) పరధనాపహరణం కంటే తిరియుట మంచిది కాదు

డి) పరుల ధనం దొంగిలించుట శ్రేయస్కరం కాదు

**20.** నేపాపాత్ముని ముఖంబు వీక్షించితినో? (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) ఏ పాపాత్ముని ముఖాన్ని వీక్షించానో? బి) ఏ పాపాత్ముని ముఖాన్ని వీక్షించలేదు.

సి) ఏ పాపాత్ముని ముఖాన్ని వీక్షించను. డి) ఏ పాపాత్ముని ముఖాన్ని వీక్షిస్తాను?

**21.** అమరావతి శిల్పకళను ప్రపంచం అనుసరించింది. (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) అమరావతి శిల్పకళ చేత ప్రపంచం అనుసరించబడింది.

బి) అమరావతి శిల్పకళ ప్రపంచం చేత అనుసరించబడింది.

సి) అమరావతి శిల్పకళను ప్రపంచం అనుసరించింది.

డి) అమరావతి శిల్పకళ ప్రపంచం చేత అనుసరించబడలేదు.

**22.** పంటలు ఎలుకల చేత తినివేయబడ్డాయి. (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) పంటలను ఎలుకలు తినేశాయి. బి) పంటలు ఎలుకల్ని తినేశాయి.

సి) పంటల చేత ఎలుకలు తినివేయబడ్డాయి. డి) పంటల చేత ఎలుకలు తిన్నవి.

**23.** 'బాబూ ఇది వేపచెట్టు' అని అన్నాడు రచయిత. (పరోక్ష కథనాన్ని గుర్తించండి) ( )

ఎ) 'బాబూ ఇది వేపచెట్టని అన్నాడు' రచయిత.

బి) బాబూ ఇది వేపచెట్టు కాదని అన్నాడు రచయిత.

సి) బాబూ ఇది వేపచెట్టని అన్నాడు రచయిత.

డి) 'ఇది వేపచెట్టు బాబూ' అని అన్నాడు రచయిత.

**24.** మహా ప్రసాదమని వ్యాసుడు పార్వతితో అన్నాడు. (ప్రత్యక్ష కథనాన్ని గుర్తించండి) ( )

ఎ) 'మహా ప్రసాదమని వ్యాసుడు' పార్వతితో అన్నాడు.

బి) 'మహా ప్రసాదం పార్వతీ అని వ్యాసుడు' పార్వతితో అన్నాడు.

సి) 'పార్వతితో వ్యాసుడు మహా ప్రసాదమ్మని' అన్నాడు.

డి) 'మహాప్రసాదం' అని వ్యాసుడు పార్వతితో అన్నాడు.

**25.** నేనీరోజు మరువలేను. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) నేనీరోజు మరువగలను. బి) నేనీరోజు మరువగలనా?

సి) నేనీరోజు మరువబోను. డి) నేను రేపు మరువలేను.

**26.** పుస్తకాన్ని భద్రపరిచే బాధ్యత వారు తీసుకోలేదు. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) పుస్తకాన్ని భద్రపరిచే బాధ్యత వారు తీసుకుంటారు.

బి) పుస్తకాన్ని భద్రపరిచే బాధ్యత వారు తీసుకున్నారు.

సి) పుస్తకాన్ని భద్రపరిచే బాధ్యత వారు తీసుకోరు.

డి) పుస్తకాన్ని భద్రపరిచే బాధ్యత వారు తీసుకోవడం లేదు.

**27.** వెన్నెల గంభీరంగా, సమున్నతంగా విస్తరించింది. (ఇది ఏ వాక్యం) ( )

ఎ) సంయుక్త వాక్యం బి) సామాన్య వాక్యం సి) సంశ్లిష్ట వాక్యం డి) మహా వాక్యం

**28.** కిందివాటిలో సరైన సంశ్లిష్ట వాక్యాన్ని గుర్తించండి. ( )

ఎ) మా సర్దారు తప్పును తెలుసుకున్నాడు. క్షమించమన్నాడు.

బి) సర్దారు తప్పును తెలుసుకున్నాడు. సర్దారు క్షమించమన్నాడు.

సి) సర్దారు తప్పు తెలుసుకోలేదు క్షమించమన్నాడు.

డి) సర్దారు తప్పును తెలుసుకొని, క్షమించమన్నాడు.

**29.** 'భూతకాలిక అసమాపక క్రియ'ను ఏమని పిలుస్తారు? ( )

ఎ) చేదర్థం బి) శత్రర్థం సి) తుమున్నర్థం డి) క్త్వార్థం

**30.** 'బాగా చదివితే మార్కులు వస్తాయి'. (ఏ వాక్యమో గుర్తించండి) ( )

ఎ) అనుమత్యర్థకం బి) చేదర్థం సి) ఆశ్చర్యార్థం డి) ప్రశ్నార్థకం

**31.** కిందివాటిలో సరైన విధ్యర్థక వాక్యాన్ని గుర్తించండి. ( )

ఎ) బడికి వెళ్లే ముందు స్నానం చెయ్యొద్దు.

బి) బడికి వెళ్లే ముందు స్నానం చేస్తారా?

సి) బడికి వెళ్లరా? స్నానం చేయరా?

డి) బడికి వెళ్లే ముందు స్నానం చెయ్యండి.

**32.** మూడు తరాల దాకా ధనం, విద్య, మోక్షం కలుగుగాక! (ఏ వాక్యమో గుర్తించండి) ( )

ఎ) ఆశీరర్థం బి) విధ్యర్థం సి) సామర్థ్యార్థం డి) సందేహార్థం

**కింది జాతీయాలను వివరించండి.**

**33.** కాలధర్మం చెందడం: ..........................

**34.** గజ్జె కట్టడం: .........................

**35.** పురిటిలోనే సంధి కొట్టడం: .......................

**కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

**36.** ఘనత: ..........................

**37.** ఆయాత్తమవడం: .................

**38.** కడుపులు మాడ్చుకొను: ....................

**రచయిత: కె. లీలాకుమార్**

www.eenadupratibha.net